## పోషకాహార లోపాన్ని నివారించడానికి అల్పాహార పథకం: జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,అక్టోబరు06 ప్రభాతవార్త:**పోషకాహార లోపాన్ని నివారించడానికి ఈఅల్పాహార పథకం తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.జిల్లాలో ఉన్న రెండు నియోజకవర్గాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నామని , విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు డ్రాపవుట్లను తగ్గించి హాజరుశాతాన్ని పెంచడం వారికి చదువు పట్ల శ్రద్ధ కలిగేందుకు ఈ పథకం ఉపయోగడుతుందని పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల మండలం వీరాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌లతో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ఎవరు కూడా ఆకలితో ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. అల్పాహారం వల్ల పిల్లలకు చదువుపై శ్రద్ధ పెరుగుతుందని హాజరుశాతం పెరిగేలా తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా స్కూల్‌కు పంపించాలన్నారు. చదువు బాగా అర్థం కావాలంటే పిల్లలు రెగ్యులర్‌గా స్కూల్‌కు రావాలి. ప్రతి మూ డవ శనివారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటుచేయాలని అధికారులకు ఆదేశించారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలు బాగా చదువుతున్నారా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయంగా జిల్లా కలెక్టర్, టిఫిన్ వడ్డించి వారితో కలిసి పిల్లలు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతులు శుభ్రం చేసుకుని అల్పాహారం స్వీకరించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా విద్యాశాఖ సిరాజుద్దిన్, జడ్పీహెచ్ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, ఎంపిడిఓ చెన్నయ్య, ఎంఈఓ సురేష్, సర్పంచ్ స్వప్న, ప్రధానోపాధ్యాయుడు శాంతన్న, టీచర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో అల్పాహారం చేస్తున్న కలెక్టర్


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగుళాంబ గద్వాల /నారాయణపేట


## భావితరాలకు గుర్తుండేలా విశ్వవిద్యాలయాలకు మహనీయుల పేర్లు..

**లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి**

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 6,ప్రభాతవార్త :** భావితరాలకు గుర్తుండేలా విశ్వవిద్యాలయాలకు మహనీయుల పేర్లు పెట్టడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ్యా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.శుక్రవారం పెద్దమందడి మోజర్ల ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో రాష్ట్ర వ్యవసాయ శాఖ్యా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చరిత్రలో వారి పేర్లు శాశ్వతంగా నిలిచేలా ఉంచడంతో పాటు,వారి స్పూర్తిని భావితరాల్లో నింపేలా సముచితమైన చేట వారి విగ్రహాల ఏర్పాటు సమాజంలో భిన్నరంగాలలో మహనీయులు కొద్ది మందే ఉంటారు.ఆయా రంగాల్లో ఆ మహనీయులే దారి చూపి మార్గదర్శకులుగా నిలుస్తారు.అందరూ మూర్గదర్శకులు కాలేరు,మహనీయులు కాలేరు తెలంగాణ గురించి హేళన చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ తాను నమ్మిన సిద్దాంతం కోసం చివరి వరకు నిలిచారు.భారత స్వాతంత్ర్యం కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా,తొలి,మలిదశ మొత్తం మూడు తరాల ఉద్యమాల్లో పాత్ర పోషించిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీదన్నారు.



## ఈవీఎం గోదామ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ నూతన జిల్లా సమీకృత కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదామ్‌ను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతిని దులతో కలిసి శుక్రవారం క్వార్టర్లీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంగోడన్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ గోదాముల వద్ద ఏమైనా సమ స్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా వారి సమక్షంలో ఈవీ ఎం గోదాము లోపల భద్రపరిచిన మొదటి స్థాయి తనిఖీ పూర్తి చేసి ఉంచిన ఈవీఎం యంత్రాలతో పాటు గదుల్లో ఉన్న వి.వి.ప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తు సామాగ్రిని, భద్రత చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్నికల తహసీల్దార్ జాకీర్ అలీ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ రఘు, వైఎస్ఆర్ టీపీ నాయకులు ఎండీ. హుస్సేన్, టీటీడీపీ నాయకులు బాలకృష్ణ, కాంగ్రె స్ నాయకులు మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 06 ప్రభాతవార్త :** జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం నారాయణపేట స్టేడియం గ్రౌండ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయంగా టిఫిన్ వడ్డించి వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెను ప్రకారం నచ్చిన టిఫిన్ పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతులు మంచిగా శుభ్రం చేసుకుని అల్పాహారం స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునిత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయ, వైస్ ఛైర్మన్ హరనారాయణ భట్టాడ్, కౌన్సిలర్లు, జడ్పీటిసి, ఎంపిపి , మార్కెట్ కమిటి ఛైర్మన్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మోడీ ఏడుకోట్ల ఉద్యోగాలు ఎక్కడ...?

**కులం, మతం పేరిట యువతను రెచ్చగొట్టేందుకు కుట్రలు**

**జెఎన్‌టియు కళాశాల మంజూరుకు సీఎం కెసిఆర్, మంత్రికి కృతజ్ఞతగా భారీర్యాలీ**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 06 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో ప్రధాని విఫలమయ్యారని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు మోడీ ఇచ్చిన హామీ ఏమైందని మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. అందరు బ్యాంకు ఖాతాలు తెరిస్తే విదేశాల నుంచి నల్లధనం తెచ్చి జమ చేస్తానన్న హామీ ఏమైందని అడిగారు. మహబూబ్‌నగర్ జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, కళాశాలను తీసుకువచ్చినందుకు మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ బిఆర్‌ఎస్వీ రాష్ట్రఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీని ఏర్పాటుచేశారు.మెట్టుగడ్డ నుంచి ప్రారంభమైన ర్యాలీలో సుమారు పదివేలమందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. దారి పొడవునా థాంక్యూ కెసిఆర్, థ్యాంక్యూ శీనన్న నినాదాలు చేస్తూ విద్యార్థులు బయలుదేరారు. న్యూటౌన్‌లో విద్యార్థుల ర్యాలీలో మంత్రి జతకలిశారు. ర్యాలీ తెలంగాణ చౌరస్తాకు చేరుకున్న తర్వాత విద్యార్థులనుద్దేశించి మంత్రి ప్రసంగిం చారు. ఉద్యోగాల కల్పనలో విఫలమైన బిజెపి నాయకులు కులం, మతం పేరిట యువతను రెచ్చ గొట్టి ఓట్లు కొల్లగొటేందుకు మాత్రమే కుట్రలు చేస్తారని పేర్కొన్నారు. పొరపాటున – మిగతా4లో..



ర్యాలీలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# పేదపిల్లల ఆకలి తీర్చేందుకు
# సీఎం అల్పాహార పథకం..!

**ఇంత గొప్ప కార్యక్రమం ఏ దేశంలో ఉండదు**

**విద్యార్థులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్న ఘనత తమదే**

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 06 ప్రభాతవార్త :** పేదలు, కష్టజీవుల పిల్లలకు ఇళ్లల్లో ఉదయమే అల్పాహారం చేయటం కష్టమని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాల విద్యార్థులకు సీఎం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ పథకంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 83,522 మందికి అల్పాహారాన్ని నిరంతరం అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులకు అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నామని, ఇంత గొప్ప కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు నెలల కిందటే అక్షయపాత్ర ద్వారా అల్పాహార పథక ప్రారంభించామని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఒకేసారి లక్షమందికి అల్పాహారం, భోజనం సరఫరా చేసే విధంగా కిచెన్ సైతం నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇది పూర్తి హైజినిక్ కండిషన్‌లో ఏర్పాటు చేసి బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా దీనివల్ల అతిపేదలు, కష్టాల్లో ఉన్నవారు పొద్దున్నే పనుల నిమిత్తం బయటకు వెళ్లినప్పుడు పిల్లలకు అల్పాహారం అందించలేని వారికి ఇది ఎంతగానో ఉపయోపడుతుందని, దీనివల్ల పిల్లల ఆరోగ్యాలు కూడా బాగుంటాయని అన్నారు. మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో 50 లక్షల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, జిల్లాలోని అన్ని పాఠశాలలకు తాగునీరు, విద్యుత్, రోడ్ల సౌకర్యం, టాయిలెట్లు కల్పించామని అన్న ఏర్పాట్లు చేశామని మంత్రి వెల్లడించారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ, స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముఢా ఛైర్మన్ గంజి వెంకన్న, రైతుబంధు జిల్లా అధ్యక్షులు గోపాల్‌యాదవ్, జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు శాంతయ్య యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షులు రాజేశ్వర్, పాఠశాల విద్యా కమిటి అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నారాయణగౌడ్, రఘురాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు వెంకట్‌రెడ్డి, బాసిత్, శ్రీనివాసులు, సీఎంఓ బాలుయాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## మూడు కోట్ల 30 లక్షల బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి

**మూసాపేట,అక్టోబరు 06 ప్రభాతవార్త :**మూసాపేట మండలపరిధిలోని నిజలాపూర్, మహ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాలకు వెళ్లి బిటిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ అలాగే ఐదు లక్షల రూపాయలతో నిర్మించబోయే ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూడు కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మితమవుతున్న బిటి రోడ్డు నిర్మాణానికి ఈ రోజు భూమిపూజ చేసుకున్నామని త్వరగా రోడ్డు పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కాంట్రాక్టర్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించామని తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది తెలిపారు. మహ్మద్ హుసేన్‌పల్లి గ్రామానికి 25 డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేశామని అలాగే గృహలక్ష్మి పథకం ధర మరో 25మంది లబ్దిదారులను ఎంపిక చేశామని తెలిపారు.గృహలక్ష్మి పథకం ద్వారా 3లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని మూడులక్షలతో పాటు లబ్దిదారలు కొంత అమౌంట్‌ను వేసుకుని ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజనంఠ పాటు ఉదయం టిఫిన్లు అందించే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు నుంచి మొదలైందని దసరా పండగ తర్వాత రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు టిఫిన్లు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో పుష్కలంగా నీరు ఉండడంతో రైతులు కూలీలు తమ పనుల్లో బిజీగా ఉంటున్నారని కొంతమంది విద్యార్థులు ఉదయం పూట తినకుండా పాఠశాలకు వస్తున్నారని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ మధ్యాహ్న భోజన పథకంతో పాట ఉదయం టిఫిన్లు అందించే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. అనంతరం – మిగతా4లో..



భూమిపూజ చేస్తున్న మంత్రి

# నిరంతరంగా..నిర్విరామంగా..
# రెండు మండలాలు..30కిపైగా కార్యక్రమాలు..

- సుడిగాలి పర్యటనచేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- అంబేద్కర్ కళాభవన్,తాసిల్దార్ కార్యాలయం ప్రారంభం
- విద్యార్థులకు కేసీఆర్ మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్6, ప్రభాతవార్త:**జడ్చర్ల నియోజకవర్గంలో నవాబుపేట, జడ్చర్ల మండలాల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సుడిగాలి పర్యటనచేశారు. సుమారు12 గంటలు..రెండు మండలాల్లో 30కిపైగా అధికారిక కార్యక్రమాలతోపాటు ఇతరత్ర అనధికార కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.

**విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు..**సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని జడ్చర్ల మండలంలోని కోడ్గల్ జెడ్పీ హైస్కూల్‌లో కలెక్టర్ జి రవినాయక్‌తో కలిసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడంతోపాటు డ్రాపౌట్స్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**అంబేద్కర్ కళాభవన్ ప్రారంభం..** మండల కేంద్రంలోని సిగ్నల్ గడ్డవద్ద ఉన్న నూతనంగా నిర్మించిన అంబేద్కర్‌కళాభవన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ స్పూర్తితోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. స్వరాష్ట్రంలో దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎన్నో పథకాలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా దళితబంధు పథక దళితుల జీవన విధానంలో ఎంతో మార్పు తెచ్చిందన్నారు. వారి అభ్యున్నతికి ఈ పథకం ఎంతో దోహదం చేసిందన్నారు. కళాకారులతో కలిసి డప్పు కొట్టి అదరనీ ఉత్సాహపరిచారు. అంతకముందు తాసిల్దార్ కార్యాలయాన్ని, కొండేడు గ్రామంలో రైతువేదికను ప్రారంభించి విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.పెద్దఆదిరాల,చిన్నఆదిరాల, నేలబండతండా,కల్లోనిమర్ల తండాలకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు.ఎక్వాయ్‌పల్లి గ్రామంలో 1.37కోట్లతో నిర్మించిన 24డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్దిదారులకు అందజేశారు. గొల్లపల్లి గ్రామంలో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు.ప్రతిపంచాయతీలో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు, యువకులు క్రీడా రంగంలో రాణించాలనే ఉద్దేశంలో ప్రభుత్వం చర్యలుతీసుకుందన్నారు.ప్రతి క్రీడాప్రాంగణానికి స్పోర్ట్స్ కిట్లను కూడా పంపిణీ చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్‌యాదయ్య,మున్సిపల్‌చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్,వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, జంగయ్య, పిట్టలమురళి, శ్రీశైలంయాదవ్,ఇమ్ము,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



అంబేద్కర్ కళాభవన్ ప్రారంభంలో డప్పు కొడుతున్న ఎమ్మెల్యే





విద్యార్థికి బ్రేక్‌ఫాస్ట్ తినిపిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## అల్పాహారం పథకం గొప్ప వరం...

**- సీఎం అల్పాహారం పథకం ప్రారంభం**

**- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, అక్టోబర్ 06 ప్రభాతవార్త:**ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం అల్పాహారం పథకం ప్రారంభించ డం గొప్ప వరం లాంటి దని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం పథకాన్ని శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యార్థులకు ఆహార పథకాన్ని ప్రవేశ పెట్టి ఆకలి తీరుస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళలను దృష్టిలో ఉంచుకొని ఇంటింటికి మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని అందిస్తున్నారని, గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, అమ్మఒడి తదితర పథకాలకు మహిళల పేరిట అందించడం మహిళల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న గౌరవం తెలుస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన ఊరు – మన బడి ద్వారా మౌళిక సదుపాయాలు కల్పిస్తోందని, ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే మధ్యాహ్న భోజనం అందిస్తుందని, బడికి వచ్చే సమయంలో ఏం తినకుండా వస్తున్నారని గుర్తించి ముఖ్యమంత్రి అల్పాహర పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం అరగంట ముందుగానే పాఠశాలకు హాజరు కావాలని, తల్లిదండ్రులు కూడా అ విధంగా మార్పులను గమనించి పాఠశాలలకు ఉదయం ఎనిమిదిన్నరకే పిల్లలను పంపించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని, విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని కూడా అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుణ, ఎంఈఓ రామారావు, ప్రిన్సిపాల్ సరళ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న ఎమ్మెల్యే

# విద్యాభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం..!

- దేవరకద్రలో విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం
- దేవరకద్ర మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల
- మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ
- ఎమ్మెల్యే ఆలకు ఆయా గ్రామాలలో ఘనస్వాగతం

**దేవరకద్ర,అక్టోబరు 06 ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.అందులో భాగంగానే విద్యార్థుల కోసం పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.దేవరకద్ర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం బ్రేక్‌ఫాస్ట్(అల్పాహారం)కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో అందరూ విధ్యనేర్చుకోవడానికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషిచేస్తున్నారన్నారు.ప్రజాసంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధానధ్యేయమన్నారు.విధ్యను అందరికి అందించాలన్న మంచి ఆలోచనతో ప్రభుత్వం ఇవివరకే మన ఊరు–మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు.తెలంగాణ వ్యాప్తంగా 27,147 పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు 23లక్షల మంది విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నరసింగమ్మతో కలసి విద్యార్థులతో ఎమ్మెల్యే ఆల బ్రేక్‌ఫాస్ చేసి వారికి కుశల ప్రశ్నలు వేసి ఉత్సాహపరిచారు.విద్యార్థుల బౌల్స్ కోసం రూ.15వేల ఆర్థికసహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి,యంఈఓ జయశ్రీ,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్ యాదవ్,మూడా సభ్యుడు కర్ణం రాజు,దేవరకద్ర పిఎసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేష్,సర్పంచ్ కొండ విజయలక్ష్మి,బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,ఏయంఓ శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల

**అభివృద్ధిపనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల**

దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లిలో శుక్రవారం రూ.3కోట్ల 27లక్షలతో చేపట్టే డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణా పనులకు ఎమ్మెల్యే ఆల భూమిపూజ చేసి ప్రారంభించారు. అలాగే రూ.5లక్షలతో చేపట్టే యాదవ సంఘం కమ్యూనిటి భవనానికి శంకుస్థాపన చేశారు.అలాగే ఎస్సీ కమ్యూనిటి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల శంకుస్థాపన చేశారు.వెంకటాయపల్లి,గద్దెగూడెం గ్రామాలకు ముఖ్యమంత్రి అందిస్తున్న స్పోర్ట్స్ కిట్‌ను ఎమ్మెల్యే ఆల ఆయా గ్రామాల యువకులకు అందజేశారు.అంతేగాకుండా గ్రామస్థులకు బతుకమ్మ చీరలను అందజేశారు.కోయిల్‌సాగర్ బటి రోడ్డు నుండి బస్వాపూర్ వరకు రూ.1.60కోట్లతో చేపట్టే బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆల శంకుస్థాపన చేశారు.అలాగే బస్వాపూర్‌లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.పెద్దగోప్లాపూర్‌లో రూ.10కోట్లతో చేపట్టే చెక్‌డ్యాం పనులకు ఎమ్మెల్యే ఆల శంకుస్థాపన చేశారు.గ్రామంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.అలాగే ఎస్సీ కమ్యూనిటి భవనాన్ని ప్రారంభించారు.అలాగే కౌకుంట్ల నుండి దాసరిపల్లి నుండి వెంకటగిరి వరకు చేపట్టే బిటి రోడ్డు నిర్మాణపనులకు భూమి పూజల చేశారు.తిరుమలాపూర్‌లో చెక్‌డ్యాం పనులకు ఎమ్మెల్యే ఆల శంకస్థాపన చేశారు.అలాగే రాజోలిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.పుట్టపల్లిలో మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



యువకులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల



చెక్‌డ్యాం పనులకు శంకస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆల

**ఎమ్మెల్యే ఆలకు ఘనసన్మానం..**

ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి దేవరకద్ర మండలానికి వచ్చిన ఎమ్మెల్యే ఆలకు శుక్రవారం ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ నాయకు లు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే ఆలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సుజాతశేఖరెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్,బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్ సర్పంచ్‌లు శ్యాంసుందర్‌రెడ్డి,యుగేందర్‌రెడ్డి, శివరాజ్,హన్మంతు,సరోజ,సక్కరి అంజనేయులు,మూడా కార్యవర్గ సభ్యుడు రకుణం రాజు,నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్,రంగయ్యగౌడ్,బాలసాయన్న,కొండ భాస్కర్‌రెడ్డి,శంకర్,మోహన్‌రెడ్డి,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు,సయ్యద్ గౌస్,కోఆప్షన్ సభ్యుడు ఖదీర్ పాష,దొబ్బలిఅంజనేయులు,కొండభాస్కర్‌రెడ్డి,మెడికల్ షాపు రాము,బీసు శ్రీనివాస్‌రెడ్డి,బైండ్లరాములు,శంకర్,యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి, జకీ,రాధాకృష్ణ,సయ్యద్ గౌస్ పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాయపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**-రైతులకు మందులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆల**

**దేవరకద్ర,అక్టోబరు 06 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.జిల్లా పశుగణాభివృద్ధి సంఘం అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పశువులకు చికిత్సలు చేసి ఎమ్మెల్యే ఆల చేతుల మీదుగా పశువుల యజమానులకు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్,వైస్ యంపీపీ తుమ్మల సు జాతశేఖర్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి,మూడా సభ్యుడు కర్ణం రాజు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్,బీఆర్ఎస్ దేవరకద్ర పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, సర్పంచ్ సక్కరి అంజనేయులు,రంగయ్యగౌడ్, బాలసాయన్న,పశువైద్యాధికారి జీషాన్‌అలి,పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ రాలేదనే మనస్తాపంతో యువకుడు మృతి..

**మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ**

**ధరూర్, అక్టోబరు 06 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన దేవర్జున్ అనే యువకుడు మొన్న విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో ఒక మార్కుతో జాబ్ రాలేదని మనస్తాపంతో గురువారం ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందిన విషయం తెలుసుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ మృతి చెందిన యువకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువత ఎవరు కూడా జాబ్ రాలేదని అధైర్య పడవద్దని,సమాజంలో బ్రతకడానికి ఉపాధిఅవకాశాలు ఉన్నాయని,ఇలాంటి కఠినమైన నిర్ణయాల వలన కుటుంబసభ్యులకు కన్నీటిని మిగులుస్తుందని సరితమ్మ అన్నారు.వీరివెంట మాజీ జడ్పీటిసి కర్రెన్న,ఉపసర్పంచ్ సవారన్న,శ్రీకాంత్‌రెడ్డి,బోయశ్రీను, దేవన్న, ఎంటికల హన్మంతు, వెంకటేష్, రవింద్రనాయుడు తదితరులు ఉన్నారు.



## బిటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 06 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి గద్వాల నుండి మల్దకల్ వెళ్లే అయిజ రోడ్డు బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూజచేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యేకు కాంట్రాక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. త్వరగా రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్ మురళి, నరహరి శ్రీనివాసులు, నరహరిగౌడ్, శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగులుయాదవ్, రంజిత్, భగరథ, వంశీ, చిన్న, వీరేష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్టేషన్ రైటర్స్‌కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 06 ప్రభాతవార్త :** డిసిఆర్‌బి ఎస్సై సునిత జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల టెక్‌టీమ్ ఆపరేటర్స్,స్టేషన్ రైటర్స్‌కి ఎస్పీ కార్యాలయంలోనే ఈ లెర్నింగ్ సెంటర్‌లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్‌శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వివిధ వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతికతను వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా ప్రతి వర్టికల్ అధికారి తన విధులను సమ ర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేలా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండాలని అంతే కాకుండా వివిధ స్థాయిలలో సాంకేతిక సమస్యలు తొలిదశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్‌కు చెందిన నేర సమాచారాన్ని సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సాంకేతికపరంగానూ తన విషయాలను తెలుసుకుని ప్రభావవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్ర మంలో అన్ని పోలీస్ స్టేషన్లలోని టెక్‌టీం ఆపరేటర్లు, ఐటి కోర్ టీమ్ శ్రీనివాసులు, ఎండి సాబేర్, శ్రీజ,రమేష్ పాల్గొన్నారు.



## ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి..

**కదం తొక్కిన ఆశాలు ర్యాలీ అంబేద్కర్ చౌక్‌లో గంటపాటు రాస్తారోకో**

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 06 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలందించే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్‌రాజ్ డిమాండ్ చేశారు. శుక్ర వారం గత 12 రోజుల నుండి నిరవధిక సమ్మె ఎంపిడిఓ కార్యాలయం ముందు సమ్మె నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగానే అంబేద్కర్ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రభుత్వదవాఖానాల్లో ప్రసవాలసంఖ్య పెరగడం అంటే ఆశాకార్యకర్తల శ్రమఫలిత మేనన్నారు.ప్రజలలో చైతన్యం కలిగించి ప్రభుత్వఆసుపత్రిలోకి ప్రజలు వచ్చేలా చేయడంలో ఆశా కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు.కరోనా కష్టకాలంలో తమప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన చరిత్ర ఆశాకార్యకర్తలను ఇలాంటి ఆశాకార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ఆశయూనియన్ నాయకురాలు ఇందిరా,స్వప్న,యశోద, అమీనాబేగం, అనురాధ,సుజాత, పార్వతమ్మ, వెంకటమ్మ, జ్యోతి, ఆశాబీ, పద్మ, రాధిక, ఆశమ్మ, రషీదబేగం, లక్ష్మి పాల్గొన్నారు.



## ప్రగతిశీల యువజన సంఘం
## 6వ మహాసభలను జయప్రదం చేయండి

**కృష్ణ,అక్టోబరు 06 ప్రభాతవార్త :** మండల కేం ద్రంలో ఈనెల 8 తేదీన జరిగే పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం నారాయణపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ అధ్యక్షులు ఈశ్వర్ పివైఎల్ కార్యదర్శి ఆనంద్ పిలుపునిచ్చారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక యువ సంపద కలిగిన దేశం మనది. కానీ ఆ యువతను సరైన మార్గంలో నడిపించే బాధ్యత పాలకులు విస్మరించారు. యువతను అన్ని రంగాల్లో రాణించేలా అవకాశాలు కల్పించకుండా రాజకీయ నాయకులు పావులుగా వాడుకుంటున్నారని ప్రశ్నించే తత్వాన్ని మృగ్యపరుస్తూ మరుగుజ్జులుగా తయారు చేస్తున్నారన్నారు. యువకుల జీవితాలలో మార్పు రావాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఈ ప్రాంతంలో గత 30సంవత్సరాలుగా పని చేస్తున్నదన్నారు.యువతను చైతన్య పరుస్తుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని యువతను సమీకరించి తనశక్తి మేరకు ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్, వెంకటేష్, రాజు, నరేష్ పాల్గొన్నారు.




## ఆధార్ అప్డేట్ కేంద్రన్ని వెంటనే ఏర్పాటు చేయాలి : బిజెవైఎం

**మక్తల్,అక్టోబరు 06 ప్రభాతవార్త :** భారతీయ జనతా యువమోర్చా బిజెవైఎం మక్తల్‌శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ పుష్పలతను కలిసి మక్తల్ పట్టణంలో ఆధార్ కార్డు అప్డేట్ కేంద్రాన్ని ప్రజలు, విద్యార్థుల ఇబ్బంది దృష్ట్యా వెంటనే ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతనెల నుండి ఆధార్ అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన కారణంగా స్థానిక మక్తల్ మున్సిపాలిటీ అయి ఉండి కూడా ఆధార్ అప్డేట్‌కోసం ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ అక్కడికి వెళ్లిన కూడా సర్వర్ ఇష్యూ ఉందని కారణాలు చెబుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ ఎప్పటికి బంద్ ఉంటుంది. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మక్తల్ పట్టణంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి మంజునాథ్, పట్టణ అధ్యక్షులు కావలి నర్సింహ పికె. పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కుర్వలింగం, పట్టణ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కుర్వలింగం, పట్టణ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బ్యాటరీ రాజు, రాజుగౌడ్, కలాల్ నాగరాజుగౌడ్ అనపల్లి రమేష్‌లు పాల్గొన్నారు.



# జిల్లాలో సీఎం అల్పాహారం పథకం ప్రారంభం..!

**-ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య బోధన రుచికరమైన భోజనం అందించాలి...**
**-జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నాలుగు పాఠశాలల్లో సీఎం అల్పాహారం పథకం లాంఛనంగా ప్రారంభమైంది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బి.శాంతకుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌లు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. మన ఊరు - మన బడి పనులను కూడా ప్రారంభించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఇండ్లీ, ఉప్మా, స్వీట్ కేసరి, పల్లి చట్నీ, సాంబర్, టమాటా చట్నీతో అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన ఊరు - మన బడి ద్వారా మౌళిక సదుపాయాలు కల్పిస్తోందని, ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే మధ్యాహ్న భోజనం అందిస్తుందని, బడికి వచ్చే సమయంలో ఏం తినకుండా వస్తున్నారని గుర్తించి ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం అరగంట ముందుగానే పాఠశాలకు హాజరు కావాలని, తల్లిదండ్రులు కూడా అ విధంగా మార్పులను గమనించి పాఠశాలలకు ఉదయం ఎనిమిదిన్నరకే పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని, విద్యతో పాటు రుచికరమైన భోజనాన్ని కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపాలని సూచించారు. అల్పాహార పథకం దసరా సెలవుల అనంతరం పూర్తి స్థాయిలో అందుతుందని తెలిపారు. మార్పులు, చేర్పులకు కూడా అవకాశం ఉంటుందని సలహాలు సూచనలు అందజేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. అల్పాహారం కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన విద్యాశాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. అంతకు ముందు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ అల్పాహారం పథకం పేద పిల్లలకు వరమని ఆమె అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం ప్రారంభించిన దాని వెనుక ఓ మానవీయ కోణం ఉంటుందన్నారు. విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు రాష్ట్రప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పథకాన్ని ప్రారంభించారని, ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింతగా పెరుగుతుందన్నారు. అల్పాహారం పథకాన్ని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు రుచికరంగా అందించేందుకు బాధ్యతలు తీసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, మున్సిపల్ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ విజయలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ భాగ్యమ్మ, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శశ్రీట్టి, డీఎస్ఓ కృష్ణారెడ్డి, జిల్లా నోడల్ అధికారి కుర్మయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిద్దిక్ హుస్సేన్, సెక్టోరల్ అధికారులు బరుపటి వెంకటయ్య, షర్ఫుద్దిన్, ప్రసాద్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణకుమారి, ఎంపీడీఓ కోటేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్


విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న జిల్లా కలెక్టర్

# బిఆర్ఎస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్న చేనేత జౌళిశాఖ ఏడి..

**గద్వాల ప్రతినిధి, అక్టోబరు 06 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిజెపి పార్టీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ మేడం రామకృష్ణ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత కార్మికుల గురించి పట్టించుకోకుండా కేవలం బిఆర్ఎస్ కార్యకర్తగా వ్యవహరిస్తూ గద్వాలలో నాలుగు చేనేత సహకార సంఘాలు ఉండి, ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిపిన ఎలెక్టెడ్ కమిటీలు ఉన్న ఆ కమిటీలకు ఏ సమాచారం ఇవ్వకుండా చేనేత సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులను నిర్వీర్యం చేయడం హాస్యాస్పదమని అధికారిపై తక్షణమే కలెక్టర్ చొరవ చూపి చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నడిగడ్డలో ఎంతో కళానైపుణ్యం ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో డికె అరుణ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమీకృత చేనేత అభివృద్ధి పథకం (క్లస్టర్ల)లను మంజూరు చేయించడం జరిగింది. ఈ పథకంలో లబ్దిదారుల ఎంపికను చేనేత కార్మికుల సమక్షంలో లేదా కలెక్టర్ సమక్షంలో లక్కిడిప్పు తీయాల్సి ఉండగా కార్యక్రమాన్ని చేనేత కార్మికులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా కొందరిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలుచుకునిపోయి లక్కిడిప్ తీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. డికె అరుణ చేనేత కార్మికుల అభివృద్ధి కొరకు 50 ఎకరాల హ్యాండ్లూమ్ పార్కును ప్రభుత్వం నుండి ప్రకటిస్తే ఇప్పటివరకు నయాపైసా ఇవ్వకుండా చేనేతపార్కును అభివృద్ధి చేయకుండా గతంలో ఇదే కెటిఆర్ 2018వ సంవత్సరం గద్వాల పర్యటనకు వచ్చి 14 కోట్ల రూపాయలు చేనేత పార్కు అభివృద్ధి కొరకు తక్షణమే విడుదల చేస్తామని చెప్పి నేటికి ఒక్కపైసా ఇవ్వకుండా చేనేత కార్మికులను మోసం చేసిన బిఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన క్లస్టర్‌ను మేమే తెచ్చినామన్న విధంగా కార్మికులను మోసం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బండల వెంకటరాములు, స్వకులశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామలింగేశ్వర కాంళ్లే, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కుమ్మరి శ్రీను, బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికంటి రామాంజనేయులు, సోషల్ మీడియా జిల్లా ఇంఛార్జి చిత్తారి కిరణ్, బిజెపి నాయకుడు రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రజక నరసింహులు, బిజెపి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కరాట సత్యం, ఓబిసి మోర్చా జిల్లాప్రధాన కార్యదర్శి దేవదాస్, బిజెపి పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాజశేఖర్, బిజెపి నాయకులు గీతారెడ్డి, వీరన్న, శివరాములు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

**-అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర,అక్టోబరు 06 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అబిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..** దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

## ఖిల్లాలో మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖిల్లాఘనాపురం,అక్టోబర్ 6,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ముందు శుక్రవారం ఎంఆర్‌పిఎస్‌మండల అధ్యక్షులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ శనివారం జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నుండి ప్రారంభం కానున్న మాదిగల విశ్వరూపం మహా పాదయాత్ర ను జయప్రదం చెయ్యాలి ఎస్సి వర్గీకరణ సాధన కోసం ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ చేస్తున్నామని మాదిగ విశ్వరూప పాదయాత్రతో పల్లెల్ని ఏకం చేసి పాలకుల మోసాన్ని చేధించి జాతికి విజయాన్ని అందించేలా అన్ని విధాలుగా జాగృతం చేయడానికి మాదిగ,మాదిగ ఉప కులాల ప్రజల్ని ఒక తాటి మీదికి తెచ్చి సామాజిక న్యాయ యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు మందకృష్ణ మాదిగ మాదిగల మహా పాదయాత్ర చేస్తున్నారని,ఆ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలిపిస్తూ ఏడు దశాబ్దాల మాదిగ ఉపకులాల ఆకాంక్ష,మూడు దశాబ్దాల అలుపెరగని పోరాటం,కోట్లదిమంది ప్రజల బతుకు బాధను కేంద్ర పాలకులు అర్థం చేసుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణను వస్తే 100 రోజుల్లోనే చేస్తామని చెప్పి కల్ల బొల్లి మాటలతో మాదిగలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.ఈ పార్లమెంటు సమావేశాల్లో గనక ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బిజెపికి రాజకీయ పతనం తప్పదని వారు అన్నారు. రాజకీయ పక్షాలు నిజాయితీతో తమ పాతమాదిగ తాము నిర్వర్తించాలని కోరారు.అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదుల విద్యార్థులు ఎస్సీ వర్గీకరణ కోసం నడుము కట్టాలని అన్నా కృష్ణమాదిగ అండగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.విద్యా,ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోసం మాదిగ,ఉపకులాలభవిష్యత్ కోసం,సామాజిక న్యాయం అమలు కోసం సుదీర్ఘ పోరాటానికి ముగింపు కోసం మంద కృష్ణ మాదిగ మహా పాదయాత్రలో భాగమై అన్న అడుగులలో అడుగు వేసి ఆశయ సాధనలో అండగా ఉండెందుకు అక్టోబర్ 7న అలంపూర్ కు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గౌరిపాగ లక్ష్మణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఘణపురం మండల అధ్యక్షులు,సంగని నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మొలకలపల్లి పరశురాముడు మాదిగ జిల్లా అధ్యక్షులు రాములు మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు యాదయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు బాలకృష్ణ,నరేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: లక్ష్మీదేవి

**చిన్నంబావి,అక్టోబర్6,ప్రభాతవార్త:**రాష్ట్రవ్యాప్తంగా ఆశవర్కర్ల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని గత 12రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న, ప్రభుత్వం స్పందించడం లేదని,అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ధర్నా,రాస్తారోకోచేయడం జరుగుతుందని తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ మండలఅధ్యక్షురాలు లక్ష్మిదేవి,మండల సిఐటియు కార్యదర్శి ఎం వెంకటేష్ అన్నారు.శుక్రవారం చిన్నంబాయి మండలకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు.ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించే దాకా నిరవధిక సమ్మె,ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వారు మాట్లాడుతూ ఆశవర్కర్లకు పారితోషకాలను 18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని,ఇతర స మస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో గత 32 సంవత్సరాలు,మైదాన ప్రాంతంలో గత 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని వారంతా బడుగు బలహీన వర్గా లకు చెందిన మహిళలని అన్నారు.డబ్ల్యూహెచ్వో ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్,అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటిం చిందని,ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశలకునేటికీ ఫిక్స్ వేతనం నిర్ణయం లేకపోవడం వలన ఆశ వర్కర్లు అన్యా యానికి గురవుతున్నారన్నారు.గతంలో పోలిస్తే ఈ కాలంలో ఆశ వర్కర్లకు పని భారం విపరీతంగా పెరిగిందని పారితోషకంతో పాటు పారితోషకాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నదని ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5:00 కొరకు సబ్ సెంటర్స్ బస్తి దావాఖానాల్లో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెప్పున్నదని,ఇంత పని చేస్తున్న ఆశాలకు కేవలం 9,750 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నదని ఇవి కూడా అందరికీ రావడం లేదు అన్నారు.నిత్యవసర సరుకులు పెరిగి ధరలు ఆకాశాని అంటడంతో వారి కుటుంబాల పోషణ భారం అయిందని వారు వ్యాఖ్యానించారు.సమస్యలు పరిష్కరించే దాకా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఆశా కార్యకర్తలు రాస్తోరోకో నిర్వహిస్తున్న దృశ్యం

## ఉడిపి పీఠాధిపతుల ఆశీస్సులు
## పొందిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ

**ధరూర్,అక్టోబరు 06 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి విచ్చేసిన ఉడిపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యాదేశు తీర్థస్వామి వారిని జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి సరితమ్మను ఆశీర్వదించారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖం రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, గట్టు కృష్ణమూర్తి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆనంద్‌గౌడ్, కొండపల్లి రాఘవేంద్రరెడ్డి, నరసింహులు, జంగం శేఖరయ్య తదితరులు ఉన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర,అక్టోబరు 06 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌యార్డుకు శుక్రవారం రైతులు విక్రయానికి 6 కింటాళ్ల ఆముదాలను తీసుకవచ్చారు.అయితే అత్యధికంగా కింటాల్ ఆముదాలకు రూ.5469 ధర పలికింది.అలాగే అతితక్కువగా రూ.5417 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## అన్నాసాగర్‌లో ప్రహరీకి
## శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్..!!

**భూత్పూర్,అక్టోబర్ 6,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లో ముస్లిం మైనార్టీల స్మశానవాటిక(ఖబ్రస్థాన్) ప్రహరీకి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జిల్లామత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,ముడా డైరెక్టర్ మూస సాయిలు,కౌన్సిలర్లు బాలకోటి,రామకృష్ణ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అజీజ్,మండలకో ఆప్షన్‌సభ్యుడు ఖాజాపాష పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరల పంపిణీ



**మక్తల్‌రూరల్,అక్టోబరు 06 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్ గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ చేశారు.ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగకు మన ఆడపడుచులకు చీరలను సారెగా మన కెసిఆర్ ప్రభుత్వం అందిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా కోటికి పైగా బతుకమ్మ చీరలను మన ప్రభుత్వం పంపిణీ చేస్తుందని 18 సం వత్సరాలు దాటిన తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి, అడిషనల్ డిఆర్‌డిఓ అంజయ్య,సర్పంచ్‌మహాదేవమ్మ,ఉపసర్పం చ్,కలాల్ కృష్ణయ్యగౌడ్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణి



**వీపనగండ్ల, అక్టోబర్ 7,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నుండి ఆడపడుచులకు రేషన్ షాపుల ద్వారా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపిటిసి భాస్కర్ రెడ్డి ముంత మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదని అందుకే తెలంగాణ ఆడపడుచులకు ముఖ్యమంత్రి కెసిఆర్, బతు కమ్మ చీరలు పంపిణీ చేయడం ఆడపడుచులకు ఎంతో సంతో షకరమని తెలియజేశారు. వీపనగండ్ల మండల కేంద్రానికి 8836 బతుకమ్మ చీరలు వచ్చాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు బసవరాజు గౌడ్,గ్రామ పంచాయితీ కార్యదర్శి నరేష్,గ్రామ ఆడపడుచులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**అమరచింత, అక్టోబర్6, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె గ్రామ శివారులో ఉన్న కేజీబీవీ పాఠశాల కు అదనపు గదుల నిర్మాణానికి 2 కోట్ల 30 లక్షల నిధుల నిర్మాణానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే అమరచింత మున్సిపల్ కేంద్రంలో నీ పురపాలక కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో అమరచింత మండలానికి మంజూరైన 650 మంది గృహలక్ష్మి లబ్ది దారులకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరలను, పట్టణ, గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ప్రభుత్వం మంజూరు చేసిన క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సబ్బండ వర్గాల అభివృద్ది ధ్యేయంగా ముందుకెళుతుందని ఆయన అన్నారు. అలాగే ప్రతి ఏడాది దసరా పండుగ సందర్భంగా



కేజీబీవీ అదనపు గదులకు నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే.

తెలంగాణ ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ చీరల తో పాటు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అమలు చేస్తున్న ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. ఇండ్లు లేని పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా మండలంలో 650 మంది లబ్దిదారులకు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇండ్లు నిర్మించుకోవాలని ఆయన లబ్దిదారులను కోరారు. మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేస్తున్న నని వచ్చే ఎన్నికలలో ఆదరించాలని ఆయన ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, తహసిల్దార్ చాంద్ బాషా, ఎంపీడీవో జ్యోతి, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ ఎస్‌ఎ రాజు, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ కాజా వీరితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసిడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే

## అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ



రామన్న గట్టు రిజర్వాయర్‌కు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బీరం

**పానుగల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** పానుగల్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ సమీపంలో నిర్మించనున్న రామన్న గట్టు రిజర్వాయర్‌కు, పానుగల్ బ్రాంచ్ కెనాల్ లైనింగ్ కు శాగాపూర్ గ్రామ సమీపంలో కెఎల్ఐ కాలువ వద్ద కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. ప్రజా, రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం పానుగల్ మండల కేంద్రంలో ఎంపీడిఓ కార్యాలయంలో స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జడ్పిటిసి లక్ష్మిచంద్రశేఖర్ నాయక్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, వైస్ చైర్మన్ సోమనాథ్ నాయక్, బిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు, దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి మునీరుద్దీన్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ నాయక్, జ్యోతి నందన్ రెడ్డి, దశరథనాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రమోద్ కుమార్‌రెడ్డి

**వనపర్తి క్రైం, అక్టోబర్6, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని మృతుల కుటుంబాలను నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ కుమార్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాసపురంకు చెందిన కావలి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి అక్కడికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరంజిల్లా కేంద్రంలోని 20వ వార్డు గాంధీనగర్ కాలనిలో ఏర్పుల ఆంజనేయులువారం రాజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి వారి నివాస గృహం వద్దకు స్థానిక వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణయ్య, నాయకుడు కృష్ణ యాదవ్ తో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు వేరు వేరుగా ఆర్థిక సహాయాన్ని చేశారు. మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మనో ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తాటిపర్తి జెడ్పీహెచ్ఎస్‌కు నూతన హెచ్ఎంగా సంగీత

**భూత్పూర్, అక్టోబర్6, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన ప్రధానోపాధ్యాయురాలిగా భూత్పూర్‌లో పనిచేసిన గెజిటెడ్ హెచ్ఎం సంగీత ఇటీవల బదిలీపై తాటిపర్తి జెడ్పీహెచ్ఎస్‌కు నూతన హెచ్ఎంగా బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ హెచ్ఎంగా పనిచేసిన వెంకటమ్మ బదిలీపై వెళ్లారు. కాగా తాటిపర్తి జెడ్పీహెచ్ఎస్‌కు హెచ్ఎంగా నూతనంగా వచ్చిన సంగీతను స్థానిక సర్పంచి ఆకుల వెంకటయ్యతోపాటు ఎంపిటీసీ దర్శనంపుల్లయ్య శాలువలు, పూలమాలలతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు, ఉపసర్పంచి మిట్ట కేశవులు, వార్డు సభ్యుడు వంగూర్ వెంకటేష్, టీఆర్ ఎస్ నాయకుడుఆకులరాములు ఇతరగ్రామపెద్దలు, పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల భవిష్యత్‌కు బాసటగా నిలువనున్న గ్యారంటీ స్కీమ్

● జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

**ఉప్పునుంతల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు బాసటగా నిలిచే పథకాలను అమలు పరచడం ఖాయమని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెద్దాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా నిలిచి వారి బాగోగుల కోసం వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు ఆరు గ్యారంటీ స్కీములను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లింగాల మండల అవుసలికుంట రంగినేని శ్రీనివాసరావు, తాలూకా నాయకులు, సీనియర్ న్యాయవాది గంగాపురం రాజేందర్, మండల నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, కట్ట అనంతరెడ్డి, వేముల నరసింహారావు, కాల్వ గోవర్ధన్‌రెడ్డి, తుమ్మన్‌పేట రామ్మోహన్ రావు, కొత్త వెంకటేశ్వరరావు, మామిళ్లపల్లి ఉపసర్పంచ్ మోహన్‌గౌడ్, తిర్మలాపురం ప్రశాంత్‌రెడ్డి, మండల యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ ఇంఛార్జిశేఖర్ గౌడ్, సూరం ప్రశాంత్‌రెడ్డి, స్థానిక నాయ కులు కొత్తరాజేంద్ర రావు, మధుసూదన్‌రావు, తిరుపతయ్య గౌడ్, కృష్ణారావు, హనుమంతరావుపార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ పార్టీలో చేరిక..:** పెద్దాపూర్ గ్రామానికి చెందిన పలువురు పార్టీ నాయకులు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, వేముల నరసింహ రావు ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, రంగినేని శ్రీనివాసరావు, న్యాయవాది గంగాపురం రాజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోభారీగా చేరారు. గ్రామ నడిబొడ్డున ఉన్న రచ్చ బండవద్దపార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రె స్ పార్టీ గెలుపుకోసం కృషి చేస్తామని వారిలో పలువురు హామీ ఇచ్చారు.

## మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ



మత్స్యకారులకు చేప పిల్లలను అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు

**పానుగల్, అక్టోబర్6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలకు జిల్లా మత్స్యశాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో చేప పిల్లలను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పులికి చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మామిడిపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి రెహామాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. దాదాపు మొదటి విడతగా ఆరు లక్షల చేప పిల్లలను మండలంలోని 10 గ్రామాల మత్స్యకార్మిక సంఘాలకు అందజేయడం జరిగిందన్నారు త్వరలోనే రెండో విడతగా ఆరు లక్షల చేప పిల్లలను అందజేయనున్నట్లు తెలిపారు. చేప పిల్లల పెంపకంలో అధికారులు సూచనలను పాటించాలని తెలిపారు త్వరలోనే మండల కేంద్రంలో మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లువారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది వీరేష్ రవి భరత్ రాజు లతోపాటు జిల్లా మత్స్యకార సంఘం డైరెక్టర్ శేఖర్. మండల నాయకులు బుచ్చన్న డబ్బా వెంకటయ్య బాలస్వామి సింగోటం తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం వల్ల విద్యార్థుల్లో శారీరక, మానసిక ఎదుగుదల

**వెల్దండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్‌తో పాటు సీఎం అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సీఎం అల్పాహారం పథకాన్ని ఎంఈఓ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం అల్పాహారం పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. వారిలో పౌష్టికాహారం లోపాలను తొలగించడంతో పాటు డ్రాప్ అవుట్ సమస్య తగ్గుతుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి సింగిల్‌విండో చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ శ్రీమతితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



సీఎం కేసీఆర్ అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## భూత్పూర్‌లో నేడు గృహలక్ష్మి పట్టాల పంపిణీ

**భూత్పూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఇల్లు కట్టుకునేందుకు సొంత జాగ ప్లాటు ఉండి ఇల్లులేని నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం కింద రు. 3లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ పథ కం కింద పట్టాలు అందుకునే లబ్దిదారులకు స్థానిక కెఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం పదిగంటలకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పట్టాలు అందజేస్తారని భూత్పూర్ మండల పరిషత్ అధ్య క్షుడు కదిరే శేఖర్‌రెడ్డి తెలిపారు. లబ్దిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, పట్టాల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరౌతారని మండలంలోని పార్టీ నేతలు, కార్య కర్తలు కార్య క్రమానికి హాజరుకావాలని ఎంపిపి కోరారు.



ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి

## తెలంగాణ ఆడపడుచులకు సర్కారు సారె

● నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ప్రమోద్ కుమార్‌రెడ్డి

**వనపర్తి క్రైం, అక్టోబర్6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆడపడుచులకు సర్కార్ తరపున ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరల పేరున సార పంపడం జరుగుతుందని నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 7వ, 25 వార్డులకు కలిపి పీర్ల గుట్ట కమ్యూనిటీ హాల్లో కౌన్సిలర్ రాములు యాదవ్, పద్మ రవిల తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ తో కలిసి వార్డు మహిళలకు బతుకమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారి పండుగలకు కానుకలను అందిస్తారని అందులో భాగంగా బతుకమ్మ చీరలను అందిస్తున్నామన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని బతుకమ్మ పండుగను కుటుంబ సభ్యులు అందరితో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ప్రతి ఆడపరచుకు ఈ సారెను ఇవ్వడం జరుగుతుందని ఆడపడుచుల ఆత్మకూరు పెంచడమే బతుకమ్మ చీరల పంపిణీకి ప్రధాన ఉద్దేశం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క మహేష్, మహిళా సంఘాల ఆర్పీలు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

**వెల్దండ, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం 60వేల లీటర్ల సామర్థ్యం గల రూ. 20లక్షల నిధులతో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ గాలమ్మతో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నారని, గ్రామ ప్రజలఅవసరాల నిమిత్తం మరో వాటర్ ట్యాంక్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి, మిషన్ భగీరథ డీఈ సుదర్శన్, ఏఈ లలిత, నాయకులు బాల్ లక్ష్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఉప్పల వెంకటేష్‌కు ఘన సన్మానం



ఉప్పల వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్‌ను శుక్రవారం భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్, శృతిలయ కల్చరర్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌లు ఉప్పల వెంకటేష్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చైర్మన్‌గా ఉన్న మిషన్ భగీరథకు వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేష్‌ను నియమించడం ఎంతో అభినందనీయమన్నారు. సన్మానించిన వారిలో పూరి రమేష్‌తో పాటు పలువురు ఉన్నారు.

## 8న జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి



మహాధర్నా పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 6 ప్రభాతవార్త:** మరికల్ చౌరస్తాలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటి ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోరాట కమిటి ప్రతినిధులు ఎం. సుదర్శన్, కె మహదేవ్, బండారి లక్ష్మయ్య, యు. రామచంద్రయ్య, బండారి మల్లేష్, యు. మధు, బండారి నరెందర్, బండారి సతీష్, బి. కృష్ణ, దర్శెల్లి, బండారి రామచంద్రయ్య, మహ్మద్ అలీసాబ్, బండారి నరెందర్ పాల్గొన్నారు. అక్టోబర్ 8న చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ ఎదురుగా ఎక్లాస్‌పూర్ గేట్ దగ్గర గత 100 రోజులుగా నిరవధిక రిలే ధర్నాలుజరుప తలపెట్టామని కావున బాధిత్ గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువకుడికి సన్మానం



చంద్రశేఖర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన తిర్మన్‌దాస్ చంద్రశేఖర్‌గౌడ్ ఇటీవల వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. శుక్రవారం కొట్ర గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాలూకా ఉపాధ్యక్షులు నాగరాజుగౌడ్, గ్రామ అధ్యక్షులు ఉడతల అల్లాజీలు తిర్మన్‌దాస్ చంద్రశేఖర్‌గౌడ్‌ను శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాగేష్‌గౌడ్, చిట్టి లక్ష్మమ్మ, యాదమ్మ, దశరథంగౌడ్, బాలస్వామిగౌడ్, నారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

## పీఆర్ క్రియేషన్స్ మీడియా చానల్ ప్రారంభం



పీఆర్ క్రియేషన్స్ లోగో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్6, ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం కేంద్రంలోని గంగాపూర్ రోడ్డులో పీఆర్ క్రియేషన్స్ పేరుతో ఏర్పాటు చేసిన మీడియా చానల్‌ను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా రిబ్బెన్ కట్ చేసి చానల్ లోగోను ఆవిష్కరించారు. ఎప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ నిజాలకు చెబుతూ నడిపించాలనా నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు సతీష్, రఘురాంగౌడ్, ఉమాదేవి, నాయకులు పిట్టల మురళి, సూరి, సంతోష్, రవి, చానల్ వ్యవస్థాపకుడు ఫణిరాజ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ బి. కృష్ణ

**కోయిల్‌కొండ, అక్టోబరు06 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్ కొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బి. కృష్ణ శుక్రవారం గ్రామంలోని ఆడపడుచులకూ దసరా కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి. కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలందరికి దసరా ఉత్సవాలను తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించుకునేందుకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దసరా పర్వదిన వేడుకలను మహిళలంతా ఘనంగా నిర్వహించుకునేందుకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు ఆంజనేయులు యాదవ్, రోజా జగన్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు టివిఖాజా, మాజీ ఎంపిటిసి గుమ్మడి రాజ్‌కుమార్, గ్రామ పెద్దలు డి నారాయణగౌడ్, మోసిన్‌ఖాన్, పి. నగేష్, బుక్ కీపర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలు బిక్షాటన చేసి నిరసన



అమరచింతలో ఆశా కార్యకర్తలు భిక్షాటన చేసి నిరసన

**అమరచింత, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** ఆశ కార్యకర్తలకు కనీస వేతముతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు బిక్షాటన చేసి నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు. గర్భిణి, బాలింతలకు వివిధ రోగాలకు సంబంధించిన వారికి సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలు సేవలను గుర్తించకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనంతో పాటు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శాంతమ్మ, సంధ్యారాణి, జయ రాణి, రసీదా బేగం, సుజాత, రాజేశ్వరి, మేరీ జయసుధ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచూర్ తాండకు చెందిన బన్య మృతి చెందారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి కుటుంబానికి హామీ ఇచ్చి పార్టీ నాయకుల ద్వారా రూ. 5వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో శ్రీను, రఘుపతి, గోపాల్, చక్రీ, గన్సియా, బీముడు, గంగిపాల్, రమేష్, కుమార్, హరిలాల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ అందజేసిన ఎమ్మెల్యే

**కెటిదొడ్డి, అక్టోబరు 06 ప్రభాతవార్త :** కెటిదొడ్డి మండల కేంద్రంలో రైతు వేదికభవనంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. 74 మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్దిపొందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి మనోరమ, సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, తహసిల్దార్ సరితారాణి, ఎంపిడిఓ, ఎంపిఓ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భీమన్న, సింగిల్‌విండో డైరెక్టర్లు రఘుకుమార్‌శెట్టి, గ్రామ సర్పంచ్ పావని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, చక్రధర్‌రావు, నవీన్‌రెడ్డి, నాయకులు, కార్య కర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## కొత్త కేశవులకు ఘన నివాళి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్6, ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే కొత్తకేశవులు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. జడ్చర్లలోని ఎంపీడీవో ఆవరణలో ఆయన విగ్రహానికి పూల మాల వేసి మౌనం పాటించారు.



ఈ సందర్భంగా ఆయన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుక్కా వెంకటేశం, కొత్త కేశవులు ట్రస్టు సభ్యుడు జోహార్‌బాబు మేడిశెట్టి, రామకృష్ణ, జగన్, గోనెల రాధాకృష్ణ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి క్రైం, అక్టోబర్6, ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలోని శ్రీనివాసపురం పరిధిలో 8వ వార్డుకు చెందిన మాజీ వార్డు మెంబర్ కావలి నరసయ్య మృతి చెందాడు. విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల జనార్ధన్ విషయాన్ని మాజీ మంత్రి చిన్నారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించి మాజీ మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరివాటి సురేష్, సీనియర్ నాయకులు చీర్ల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరివాటి మసికొండ, పోలికల బాలస్వామి, వెల్డింగ్ నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్‌లో నేడు ఎమ్మెల్యే ఆలచే బతుకమ్మ చీరల పంపిణీ

### -మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్..

**భూత్పూర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ మరో పదిరోజుల్లో జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆడ పడుచులు, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బతుకమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పలు గ్రామాలు, పట్టణాలలో చీరల పంపిణీ చేశారు. ఈ క్రమంలో భూత్పూర్ పట్టణ కేంద్రంలోని పదోవార్డులో ఉన్న శ్రీహనుమాన్ దేవాలయ ఆవరణలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం సాయంత్రం ఐదు గంటలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తెలిపారు. లబ్దిదారులైన ఆడపడుచులు, మహిళలు తమ బీపీఎల్ కార్డులు, ఆధార్‌కార్డులు తమ వెంట తెచ్చుకుని ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను పట్టుకెళ్లాలని సూచించారు. చీరల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ కోరారు. మండలంలోని తాటిపర్తి, పోతులమడుగు గ్రామాలలో స్థానిక నేతలు, సర్పంచులు, ఎంపిటీసీలు గ్రామ మహిళలు, ఆడ పడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. తాటిపర్తిలో చీరల పంపిణీ కార్యక్రమంలో ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, స్థానిక సర్పంచి ఆకుల వెంకటయ్య, ఎంపిటీసీ పుల్లయ్యలు పాల్గొని చీరలు పంపిణీ చేశారు. పోతులమడుగులో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణతో పాటు మాజీ ఎంపిటీసీలు చల్లా పోలీస్ వెంకట్‌రెడ్డి, ముడావత్ రమేష్‌చందర్, నాయకులు బోయిన కృష్ణయ్య, బోల శేఖర్ తదితరులు పాల్గొని బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

## సదగోడులో బతుకమ్మ చీరలు పంపిణీ



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ

**ఉప్పునుంతల, అక్టోబరు6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని సదగోడు, ఉప్పునుంతల, లక్ష్మాపూర్ గ్రామాలలో పంపిణీ చేశారు. ఆయా గ్రామ పంచాయతీల ఆవరణ వద్ద మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దసరా పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలకు కానుకగా చీరలు పంపిణీ చేయడం జరిగిందని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, మండల కో ఆప్షన్ మెంబర్ బాబు మియా, సదగోడు సర్పంచ్‌మల్లారెడ్డి, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, రాజారత్నం, రేషన్ డీలర్లు, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మహిళలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



పార్టీలో చేరిన నాయకులతో ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే

**వంగూరు, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలో నుంచి 30 మంది కార్యకర్తలు కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, సాయన్న, మీసాల జంగయ్య, సయ్యద్ నిజామొద్దిన్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గువ్వల పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి మరింత అభివృద్ధి చేసుకుంటామని, ఇతర పార్టీల్లో కార్యకర్తలను గుర్తించడం లేదన్నారు. రాబోవు ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని, ఆయన గెలుపుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మలాలుయాదవ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లసంఘం మండల అధ్యక్షులు అంజి, బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షులు నాగేష్, సీనియర్ నాయకులు ఆనందరెడ్డి, శ్రీపతిరావు, మదన్‌రెడ్డి, ఎండీ.శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుగా క్యామ మల్లయ్య



బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందుకుంటున్న క్యామ మల్లయ్య

**అచ్చంపేట, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా వంగూరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన క్యామ మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ క్యామ మల్లయ్యను జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన క్యామ మల్లయ్య మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగుమహేష్‌యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, విక్రమ్‌గౌడ్, సింగం నాగేష్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించి నూతన కమిటీలను ఏర్పాటు చేసి బీసీలను చైతన్యపరిచి రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటేందుకు కృషిచేస్తానన్నారు. రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై రాబోవు రోజుల్లోపెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించి బీసీల ఐక్యతను చాటి బీసీలకుదక్కాల్సిన వాటాను దక్కించుకునేందుకు కృషి చేస్తామన్నారు.

## నూతన అగ్ని మాపక కేంద్రం ప్రారంభం

**కల్వకుర్తి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవాల శాఖ నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి



శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక సేవాలు ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్, కౌన్సిలర్ కౌసల్య, సింగిల్‌విండో అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గోవర్ధన్, వివిధ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లోకి కసిరెడ్డి నారాయణరెడ్డి..

### - ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున కార్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



కార్గేతో కలిసి పార్టీలో చేరిన కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్, వారి వర్గీయులు



కార్గేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** సుదీర్ఘకాలంగా కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన మేమున్నామని భరోసాను కల్పిస్తూ పార్టీ పటిష్టను పెంచిన నాయకులు. పార్టీయే సర్వసమనుకొని అన్ని విధాలుగా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం వల్ల ఎన్నాళ్లు ఈ వెట్టిచాకీరి అని, బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలను హీనంగా చూస్తూ స్వలాభాల కోసం పాటు పడుతున్న నాయకుల పాలనకు చరమగీతం పాడేందుకు రానున్న ఎన్నికల్లో కృషి చేస్తామని దీక్ష బూని కాంగ్రెస్ పార్టీలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌లు తమ వర్గీయులతో కలిసి చేరారు. శుక్రవారం ఎమె ల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో పాటు తమ వర్గీయులు టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, సీడబ్ల్యూసీ నేత చల్లా వంశీచంద్‌రెడ్డిల సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జన కార్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కల్వకుర్తి మాజీ సర్పంచ్‌లుబృంగిఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, కడ్తాల్ ఎంపీపీ కమ్లీమోత్యనాయక్, ఆమనల్లు ఎంపీపీఅనిత, వెల్దండమండలసింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌యాదవ్ తమ అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ, జెడ్పీవైస్ చైర్మన్‌లతో కలిసిపార్టీలో చేరారు. అనంతరం కార్గేకు ఎమ్మెల్సీ పుష్పగుచ్ఛం అందించారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన కల్వకుర్తి నియోజకవర్గ నేతలు

# విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం

**ఇటిక్యాల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం వలన విద్యార్థుల్లో రక్తహీనత లోపం తగ్గించి ఆరోగ్యం పెరుగుదలను మెరుగుపరుస్తుందని అలాగే పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం కూడా పెరుగుతుందని తల్లిదండ్రులకు పనిభారం తగ్గుతుందని ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీఎంపి మంద జగన్నాథం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం నేటినుండి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తుండగా అందులో భాగంగా అలంపూర్ నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా మండల పరిధిలోని ధర్మవరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, జిల్లా విద్యాధికారి సిరాజుద్దిన్, జడ్పీ సీఈఓ ముసాయిదా బేగం హాజరై విద్యార్థులకు అల్పాహారంలో భాగంగా ఉప్మాను విద్యార్థులకు అందజేశారు. అల్పాహారంలో రోజు ప్రకటించిన మెను ప్రకారం ప్రధానోపాధ్యాయులు వండి పంచిపెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజు, ఎంపిడిఓ రాఘవ, సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, సర్పంచ్ మధు



అల్పాహారం పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

నాయుడు, విద్యాకమిటి ఛైర్మన్ బీసన్న, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ధర్మవరంగ్రామంలో ప్రభుత్వంమహిళలకు పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను ఢిల్లీఅధికార ప్రతినిధి, మాజీ ఎంపిమంద జగన్నాథం, ఎమ్మెల్యే అబ్రహం, జడ్పీ సీఈఓ ముసాయిదాబేగం, ఎంపిడిఓ రాఘవ, పంచాయతీ కార్యదర్శి అనిష్‌కుమార్, సర్పంచ్ మధునాయుడు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

### ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా..

# ప్రజా సంక్షేమ పథకాలపై ప్రశ్నిస్తే కేసులా..?

**బాలానగర్, అక్టోబరు 06 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు గాని, ప్రతిపక్షాలకు గాని పాలకులను ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వేచ్ఛ కూడా ఈ తెలంగాణ ప్రభుత్వంలో లేదా, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తే తప్పేంటని కాంగ్రెస్ పార్టీ బాలానగర్ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్ ప్రశ్నించారు. శుక్రవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలానగర్ మండలం మోతిఘనపూర్ గ్రామంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నిర్వహించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి తదితరులు గ్రామ సమస్యలపై నిలదీస్తే దాడి చేసి బెదిరించారని ఆరోపించారు. ఇది బిఆర్ఎస్ నాయకుల రౌడీయిజానికి నిదర్శనమని మండిపడ్డారు. గ్రామానికి చెందిన 25 మంది గొర్ల కోసం డిడిలు కట్టారని ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే మా పార్టీ నాయకుడు సుప్ప ప్రకాష్ దౌర్జన్యం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై పిడిగుద్దులు గుద్దారని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామస్తుల తరపున ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం మాత్రమే జరిగిందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుశంకర్‌నాయక్, నాయకులు నరసింహారెడ్డి, అరుణ్‌కుమార్, వెంకట్ నాయక్, సోమ్లానాయక్, మల్లేష్ యాదవ్, దశరథ్, రఫిక్, ప్రవీణ్‌యాదవ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, బిల్యా పాల్గొన్నారు.

## గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని ఎమ్మెల్యేకు వినతి



**గండీడ్, అక్టోబరు 06 ప్రభాతవార్త :** గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రజలందరు గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని 14 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి గండీడ్‌కు వచ్చిన సందర్భంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గండీడ్ మండలం ఎప్పుడు పరిగి నియోజకవర్గంలో ఒక భాగం లాంటిది గండీడ్ మండలం అంటే నాకు గుండెకాయ లాంటిదని చెప్పారు. మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపడానికి కల్వకుంట్ల తారకరామారావును కలవడానికి రెండు మూడు రోజుల్లో ఒక తేదీ చూసుకుని కలుస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గండీడ్, అక్టోబరు06 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పగిడ్యాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, బల్సురగొండ, కొండాపూర్, మన్సూరపల్లి, రెడ్డిపల్లి గ్రామాలను అనుధానం చేస్తూ ఏర్పాటు చేసిన బిటి రోడ్డును ప్రారంభించారు. పంచలింగాల తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, క్రీడాప్రాంగణం, డంపింగ్ యార్డు, పార్కును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యాగౌడ్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు రాణి, వనజ కరుణాకర్‌రెడ్డి, రాజునాయక్, చంద్రకళ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులుపెంట్యానాయక్, రామచంద్రారెడ్డి, కిష్టారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.



## ముదిరాజ్‌ల బైక్‌ర్యాలీ



**నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు6 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సింగారం చౌరస్తా నుండి నారాయణపేట జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ర్యాలీలో ముదిరాజ్‌ల జెండా పాట నినాదాలతో నారాయణపేటను హోరెత్తించారు. జిల్లా నలుమూలల నుండి వేలాది మంది యువత సంఘం సభ్యులు ఎద్ద ఎత్తున సొంత డబ్బులతో బైకులు తీసుకుని నారాయణపేట జిల్లా కమిటి పిలుపులో భాగంగా పల్లెనుండి జిల్లాకు పయనమయ్యారు. ర్యాలీలో చిన్న, పెద్ద తేడా లేకుండా సంఘమే తమకు అండ అంటూ ముదిరాజ్‌లు కదం తొక్కారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మాట్లాడుతూ అత్యధికంగాజనాభాకలిగిన ముదిరాజులంఅన్ని రకాలుగా వెనుకబాటుత నానికి గురవడం జరిగిందని మరీ ముఖ్యంగా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 119 సీట్లలో ఏఒక్కరికి టికెట్లు కేటాయించకపోవడం దేనికి సంకేతమన్నారు. నారాయణపేట జిల్లాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్‌లకు టికెట్ కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, సుగప్ప, లాలు ముదిరాజ్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్‌కుమార్, డైరెక్టర్ కోళ్ల వెంకటేష్, ఎంపిపిరాములు, నరసింహనాయుడు, సరాఫ్ కృష్ణ, నారాయణపేట ముదిరాజ్‌సంఘం పట్టణఅధ్యక్షులు వెంకటయ్య, దామరగిద్ద ముదిరాజ్ సంఘంఅధ్యక్షుడు మేకలహనుమంతు, నాయకులు వాకిటి శ్యాములొద్ద, ఆంజనేయులు, ఉజ్జల్లిబసవరాజ్, నరసింహ, పెద్దలు, యువకులు, వేలాదిగా పాల్గొన్నారు.

## దేవాలయానికి సిమెంట్ బెంచీల బహూకరణ

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో వాసవీక్లబ్ 108ఎ గవర్నర్ మేడిశెట్టి రామకృష్ణ పర్యటన సందర్భంగా పంజుగుల గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో శుక్రవారం 4 సిమెంట్ బెంచీలను క్లబ్ సభ్యులు బహూకరించారు. ఈ సందర్భంగా మేడిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని, అప్పుడే మనిషిలో సత్ప్రవర్తన అలవాటు పడుతుందన్నారు. క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ ఆకుతోట మధుమోహన్, రీజియన్ చైర్మన్ ఇరువెంటి రమేష్, రీజియన్ సెక్రటరి జూలూరి సత్యనారాయణ, జోన్ చైర్మన్ పోల విజయ్‌కుమార , భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, కుమారస్వామి, సలీం తదితరులు ఉన్నారు.

## మోడీ ఏడుకోట్ల ఉద్యోగాలు ఎక్కడ...?

మొదటి పేజీ తరువాయి భాగం...

కూడా యువత వారి మాయలో పడవద్దని కోరారు. యాదాద్రి, మన్యంకొండ లాంటి అనేక దేవాలయం తెలంగాణ ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దిన మంత్రి తెలిపారు. గూగుల్, ఆపిల్ లాంటి ప్రఖ్యాత కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చి రాష్ట్రం యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగాలను కల్పిస్తోందని, మహబూబ్‌నగర్ ఇలాంటి ద్వితీయ శ్రేణి నగరాల్లో కూడా ఐటి కంపెనీలను తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలను అందిస్తున్న ఘనత తమదని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి అమర్ రాజా పరిశ్రమ ద్వారా పదివేల ఉద్యోగాలను అందిస్తున్నామన్నారు. సీఎం కెసిఆర్ ఆశీర్వాదంతో వచ్చిన జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ద్వారా స్థానికంగానే నాణ్యమైన ఉచిత ఇంజనీరింగ్ విద్యను చదివి ఇక్కడే పెద్దపెద్ద ఐటి ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పిస్తావన్నారు. యువత రోజుకు20 గంటలు కష్టపడి వారు బాగుపడేలా చూస్తామన్నారు. దేశంలోనే అతిపెద్ద అర్బన్ ఎకో ఫారెస్టు మన దగ్గరే ఉండడం గర్వకారణం అన్నారు. మన్యంకొండ రోప్‌వే, శిల్పారామం, జంగిల్ సఫారీ మహబూబ్‌నగర్‌కు మణిహారంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం సీఎం కెసిఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటానికి విద్యార్థులు క్షీరాభిషేకం చేశారు. జెఎన్టీయు కళాశాల వచ్చిందన్న సంబరంతో విద్యార్థులు నృత్యం చేశారు. న్యూటౌన్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ఇసుకేస్తే రాలనంతగా విద్యార్థులు తరలివచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, విద్యార్థి నాయకులు శివ, నాని, సత్యపాల్, మనీష్‌గౌడ్, పవన్, గణేష్, శ్రీకాంత్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మూడు కోట్ల 30 లక్షల బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి

మొదటి పేజీ తరువాయి భాగం...

జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంట్లో తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంక్షేమ పథకాలు తీసు కున్న ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలిపారు. గ్రా మాల్లో ప్రతి ఇంట్లో ఏదో రూపంలో లబ్ధి పొందిన వారే ఉన్నారని లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రతిపక్షాలకు డిపాజిట్ కూడా దక్కకుండా చేయాలని తెలి పారు. మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు పుష్కలంగా దొరు కుతుందని సాగునీరు వచ్చే విధంగా కృషి చేసిన మంత్రి నిరంజ న్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. సర్పంచ్ నిర్మల కాశినాథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజ న్‌రెడ్డి గ్రామానికి ఎంతో అభివృద్ధి చేశారని తన సొంత ఖర్చుతో 25 మందికి కుట్టు మిషన్లను అందించాలని 25 డబుల్ బెడ రూంలు మం జూరు చేశారని మరో25 మందికి గృహలక్ష్మి పథకం ద్వారా 25 మం ది లబ్దిదారులు ఎంపికయ్యారని గ్రామస్తుల తరపున మంత్రికి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ సరోజ, వనపర్తి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌నిర్మల కాశినాథ్, ఎంపిటిసి సిజి గోవర్ధన్, ఉపసర్పంచ్ విజయ్ కుమార్, రాష్ట్ర బిఆర్ఎస్‌నాయకుడు పండగ నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి... శవమై తేలాడు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్6 ప్రభాతవార్త:** పెద్దకొత్తపల్లి మండలం చెన్నరావుపల్లి గ్రామానికి చెందిన పంగిడి చెరువు జాముడు గత నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన వ్యక్తి శుక్రవారం శవమై చెట్ల పొదల్లో కనిపించడంతో గ్రామంలో ఒక్కసారిగావిషాధచాయలు అలుముకున్నాయి. గత మంగళవారం ఉదయం చాయ్ తాగడానికి వెళ్లిన వ్యక్తి నేటికి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు వెతకడం మొద లుపెట్టారు. ఎంతకీ రాకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా ఇచ్చారు కానీ ఫలితం లేకుండా పోయింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాహనంతో గుద్ది చంపినట్లుగా అతని కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. మృతుడి భార్య దేవమ్మ నా భర్తను ఎవరో చంపి చెట్ల పొదల్లో పడేసి పోయారని, ఈసంఘటనకు కారణమైన వారిని పట్టుకొని మాకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**అచ్చంపేట, అక్టోబర్ 06 ప్రభాతవార్త:** గత 12 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టిన ఆశా వర్కర్ల శిబిరానికి వెళ్లి వారికి డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే బ్రతుకులు మారుతాయని నమ్మిన అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ నట్టేట ముంచిన పరిస్థితి నెలకొందన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని, అన్ని పనులను నిర్వరిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికి ఫిక్స్‌డ్ జీతం లేక ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికం రూ.18వేలు అందించాలని, ఇతర సకల సదుపాయాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ

**లింగాల, అక్టోబరు 06 ప్రభాతవార్త :** మండలంలోని అంబట్‌పల్లి, సూరాపూర్, కొత్తకుంటపల్లి, రాయవరం, లింగాల తదితర గ్రామాల్లో మహిళలకు ఎంపిడిఓ గీతాంజలి ఆయా గ్రామాల సర్పంచ్‌లు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ ఆనంద్‌రెడ్డి, సర్పంచ్‌లు రవిశంకర్, పర్వతాలు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల శ్రేయస్సే కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే

**కొల్లాపూర్, అక్టోబరు6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం నిత్యం ప్రణాళికలు సిద్ధం చేసే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని కెజి నుంచి పిజి వరకు సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన ఆహారాన్ని అందిస్తున్నారని అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అల్పాహార పథకాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 27,147 పాఠశాలల్లోని దాదాపు 23 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కలగనుందని తెలిపారు. పాఠశాల కంపౌండ్ వాల్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంఛార్జి తహసీల్దార్‌కు ఘన సన్మానం

**ఇటిక్యాల, అక్టోబరు6 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన సౌలభ్యం కోసం ప్రజల ఆకాంక్ష మేరకు కొత్తగా ఎర్రవల్లి మండలాన్ని ఏర్పాటు చేసింది. గురువారం సాయంత్రం ఎర్రవల్లి కొత్త మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎర్రవల్లి కొత్త మండల ఇంఛార్జి తహసిల్దార్‌గా నందిని బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎర్రవల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ, వెంకటన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మెడికల్ మద్దిలేటి, వెంకటేష్ యాదవ్, రవి, పరిష, బీచుపల్లి, శంకర్, హుస్సేన్, మహేష్, ఖాజా, ఉమాపతి నాయుడు, అంజి పాల్గొన్నారు.

## విద్యార్థికి అభినందనలు

**ఇటిక్యాల, అక్టోబరు 06 ప్రభాతవార్త:** జిల్లాస్థాయి తాయిక్వాండో చాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 3,4 తేదీల్లో జగిత్యాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి సందీప్ పోటీల్లో సిల్వర్ పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో తాయిక్వాండో పోటీలో సిల్వర్ పథకం సాధించిన విద్యార్థి సందీప్‌ను ఆయన అభినందించారు. అంతేకాక విద్యార్థి తల్లిదండ్రులు జ్యోతి, రాజా రమేష్‌ను కూడా అభినందించారు.